## ఖరీఫ్ పంటల కోత సమయములో అంచనా ధర 2017-18

శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల , తిరుపతి, ఇన్స్టిట్యూట్ అఫ్ అగ్రిభిజినెస్ మేనేజ్ మెంట్ వారి ఆద్వర్యం లో నడుస్తున్న అగ్రికల్చరల్ మార్కెట్ ఇంటలిజెన్స్ సెంటర్ (అమిక్) ఈ క్రింది పంటలకు అంచనా ధరలు విడుదల చేశారు దీని ప్రకారం.

**ఎండుమిర్చి ధర రాబోవు మార్చి నెలలో రూ. 10,500 పైన పెరిగే అవకాశం ఉండవచ్చు**

మధ్యప్రదేశ్ ఉత్పత్తి చాలా తక్కువగా ఉన్నందున మరియు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో 2017-18 సంవత్సరములో 25 నుండి ౩౦ శాతం వరకు ఉత్పత్తి తగ్గే అవకాశము ఉన్నందు వలన దీనిని దృష్టిలో పెట్టుకొని గుంటూరు మార్కెట్లోని గత 15 సంవత్సరములు మోడల్ ధరలు తీసుకొని ఆర్ధిక విశ్లేషణ తరువాత, మార్కెట్ సర్వే ప్రకారం **ఎండు మిర్చి** ధరలు రాబోవు మార్చి నెలలో రూ. 10,500 పైగా ఉండే అవకాశం గలదని అంచనా వేశారు.